


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, వైకాపా అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం తాడే పల్లిలోని క్యాంపు కార్యాలయంలో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా నెల్లూరు నగర ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి, జగన్ మోహన్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలు, త్వరలో స్థానికసంస్థల ఎన్నికలు జరుగుతున్న తరుణంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, తదితర అంశాలను వారు చర్చించారు. ఈ కార్యక్రమలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టౌలు



**పొదలకూరు, జూలై 21, ప్రభాతవార్త** మండలం అమ్మ వారి పాళెంలో అంగన్ వాడీ కార్యకర్తలకు స్టౌలు సర్వేపల్లి శాసనసభ్యులు సో మిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడులు మంగళవారం అందజేసారు. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం అందించిన ఇండక్షన్ స్టౌలు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఓడీఓపీ కింద నెల్లూరు ఉత్పత్తులకు ప్రాధాన్యం

**- పార్లమెంటులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద సమాధానం**
**- ఉదయగిరి చెక్క వస్తువులు, పాటూరు చీరలకు ప్రత్యేక గుర్తింపు**
**- గ్లోబల్ మార్కెటింగ్, ఎగుమతుల ప్రోత్సాహకంపై కేంద్రం స్పష్టం**



**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త - వైద్యం** దేశంలో ప్రతి జిల్లా కేంద్రంగా స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు సంబంధించిన వివరాలపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంటులో పలు ప్రశ్నలు లేవనెత్తారు. నెల్లూరు జిల్లా నుంచి ఉత్పత్తుల ఎంపిక, వాటి ఉత్పత్తి, విక్రయాలు, ఉపాధి కల్పన, ఎగుమతులకు కేంద్రం అందిస్తున్న సహాయంపై ఎంపీ అడిగిన ప్రశ్నలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద మంగళవారం పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎంపీ అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల నుంచి మొత్తం 99 ఉత్పత్తులను (26 ప్రాథమిక, 26 ద్వితీయ, 21 తృతీయ, 26 కేటగిరీ ఉత్పత్తులు) ఓడీఓపీ కింద గుర్తించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. నెల్లూరు జిల్లా నుంచి ప్రాథమిక ఉత్పత్తిగా ఉదయగిరి చెక్క భోజన సామగ్రి (ఉదయగిరి స్పూన్లు/చెక్క వస్తువులు)ని, ద్వితీయ ఉత్పత్తిగా పాటూరు కాటన్ సిల్క్ చీరలను ఓడీఓపీ పథకం కింద గుర్తించినట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఓడీఓపీ కింద గుర్తించిన ఉత్పత్తుల ప్రచారం, విక్రయాల కోసం ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశీయంగా, అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న ప్రదర్శనల్లో ఈ ఉత్పత్తుల ప్రదర్శనకు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం, పాయకరావుపేట పట్టు చీరల తయారీలో సుమారు 100 మంది చేనేత కార్మికులు నిమగ్నమై ఉన్నారని, ఓడీఓపీ కింద గుర్తించిన తర్వాత రూ. 10.08 కోట్ల విలువైన ఉత్పత్తి నమోదైనట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. ఓడీఓపీ ఉత్పత్తుల విక్రయాలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వ ఇమార్కెట్‌ప్లేస్ పోర్టల్‌లో జిఈఎం ఓడిఓపి బజార్‌ను ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ మార్కెటింగ్ సౌకర్యం కల్పించినట్లు వివరించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల ద్వారా అంతర్జాతీయ కొనుగోలు దారులు, అమ్మకందారుల సమావేశాలు నిర్వహిస్తున్నామని, భారతదేశంలో జరిగే అంతర్జాతీయ, బహుళపక్ష సమావేశాల్లో ఓడీఓపీ ఉత్పత్తులను ప్రత్యేక బహుమతులుగా అందిస్తూ అంతర్జాతీయంగా గుర్తింపు తెస్తున్నట్లు చెప్పారు. అలాగే జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద జాతీయ, రాష్ట్ర స్థాయి ఎక్స్‌పోలు నిర్వహిస్తూ చేనేత రంగానికి మార్కెటింగ్ మద్దతు ఇస్తున్నామని, హ్యాండ్లూమ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ సహకారంతో ఎగుమతికి తగిన ఉత్పత్తులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఎగుమతుల ప్రోత్సాహంలో భాగంగా, మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ సమాచారం ప్రకారం.. 2024 ఆర్థిక సంవత్సరంలో దేశం మొత్తం రూ.71,070 కోట్ల (7.38 బిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైన సీఫుడ్ ఎగుమతుల్లో, విశాఖపట్నం పోర్టు నుంచే రూ.21,090 కోట్ల (2.19 బిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైన ఎగుమతులు జరిగాయని కేంద్ర మంత్రి వివరించారు.

యాంటీబయాటిక్ రహిత నాణ్యమైన ఆక్వాకల్చర్ ఉత్పత్తులకు ఎంపెడా షాఫారీ సర్టిఫికేషన్‌ను అర్హులైన హేచరీలు, ఫీడ్ యూనిట్లకు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సంప్రదాయ మత్స్యకారులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద పడవలు, వలలు అందించడం, సముద్రపాచి సాగు యూనిట్ల ద్వారా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించడం వంటి చర్యలు కూడా చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఓడీఓపీ పథకం కింద మరిన్ని ఉత్పత్తులను చేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రస్తుతం ఎలాంటి కొత్త ప్రతిపాదనలు అందలేదని కేంద్ర మంత్రి వెల్లడించారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ పనితీరు అవార్డు బాధ్యతను పెంచింది

## కమిషనర్ వై.ఓ.నందన్




**నెల్లూరు కార్పోరేషన్, జులై 21 ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ క్లీన్‌స్వీప్ -30రోజుల కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ బెస్ట్ పెర్ఫార్మింగ్ యుఎల్‌బిగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది పారిశుద్ధ్య నిర్వహణలో మనందరి బాధ్యతను మరింతగా పెంచిందని కమిషనర్ వై.ఓ.నందన్ హర్షం వ్యక్తం చేశారు. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉత్తమ నగరపాలక సంస్థ అవార్డును అందుకొన్న సందర్భాన్ని పురస్కరించుకొని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మూడులక్షలకు పైగా జనాభా కలిగిన పట్టణ స్థానిక సంస్థల విభాగంలో లభించిన ఈ ప్రతిష్టాత్మక అవార్డును గుడివాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో సిఎం నెల్లూరు నగర పాలక సంస్థకు అందజేసి ప్రోత్సహించారని తెలిపారు. ఈ పురష్కారం నగర పారిశుద్ధ్య నిర్వహన, మన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, ప్రజల భాగాస్వామ్యం, పరిశుభ్రతలపై అవగాహన కార్యక్రమాలు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు ప్రజలు సమిష్టి కృషికి లభించిన గుర్తింపుగా నిలిచిందని కమిషనర్ ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ విజయానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పరిపాలన శాఖనెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య సిబ్బంది నగర ప్రజలందరికి నెల్లూరు మున్సిలప్ కార్పొరేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోందని కమిషనర్ ప్రకటించారు. మననగరం, మన బాధ్యత మన గర్వం అనే బావతో ప్రతి పౌరుడు పరిశుభ్రమైన హరితమైన నెల్లూరు నిర్మాణానికి ఇదే ఉత్సాహంతో సహకరించాలని ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో మరింత మెరుగైన ప్రగతిని కనబరిచేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలను అందుకునేందుకు సంసిద్ధంగా ఉంటామని కమిషనర్ తెలిపారు. భవన నిర్మాణ సామాగ్రి తరలింపు సమయంలో రోడ్లపై ఇసుకను వేదజల్లుకుంటూ వెళ్ళే చర్యలను పూర్తిస్థాయిలో నిరోధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వాహనాల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. అదే విధంగా వ్యర్థాలను రోడ్ల పక్క దంపింగ్ చేసే వారిని గుర్తించి పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకోవడంలో రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, మేయర్ దేవరకొండ సుజాతఅశోక్, డిప్యూటీమేయర్లు రూప్‌కుమార్ యాదవ్, తహసీన్ అన్ని డివిజన్లకార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు సహకారం ఎనలేనిదని కమిషనర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటికమిషనర్ చెన్నుడు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ.దినేష్, మలేరియా విభాగం డాక్టర్ జిజియా, టిపిఆర్ఓ శానిటేషన్ సూపర్‌వైజర్లు శానిటేషన్ ఇన్స్‌పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే



**గూడూరు, జూలై 21, ప్రభాతవార్త** నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న యాజమాన్యాలకి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని తెలియజేస్తున్నామని రాబోయే రోజుల్లో గూడూరు నియోజకవర్గం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. పలు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఎంపికైన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కంపెనీలు ఏర్పాటు చేసే వారికి స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని తెలియజేస్తున్నామని నియోజకవర్గంలో క్రిస్ సిటీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అలాగే భారీ ఫర్నిచర్ పరిశ్రమ త్వరలో ప్రారంభం కానుంది అని ఇంకా అనేక పరిశ్రమలు వస్తాయని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు జాబు క్యాలెండర్ కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని అనేకమంది డీఎస్సీ చదివిన వారికి టీచర్ పోస్టులు ఇవ్వడం జరిగిందని వీటిని రద్దు చేయాలని ప్రతిపక్ష వైసిపి పార్టీ కోర్టుకు వెళ్లిందని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుది అని గత వైసిపి ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుని అరెస్టుచేశారని దీనిపై ఉద్యోగాలు పొందిన వారందరూ నిరసన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, వెంకటేశ్వరరాజు, వాటంబేడు హరి కు మార్, ర వీంద్ర రెడ్డి, చిన్నా వైయస్సార్, ముమ్మడి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయించడమే లక్ష్యం



**పొదలకూరు జూలై 21, ప్రభాతవార్త** పొదలకూరు మండల అభివృద్ధి జరిగిందే మా హయాంలో ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేసే అవ కాశం లభించడం నాఅదృష్టం అమ్మవారిపాళెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది పొదల కూరు మండలం అమ్మవారి పాళెంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మొదట ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మీయ్య నాయుడుతో కలిసి నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ మోటారు సైకిల్ ర్యాలీతో సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికిన అమ్మవారిపాళెం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమిరెడ్డి కామెంట్స్ సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్..ప్రజా సంక్షేమం విషయంలో దేశంలో ఎవరికీ రాని ఆలోచనలు ఆయనకు వచ్చాయి పింఛన్లు, పక్కా ఇల్లు, రూ.2కే కిలో బియ్యం, రైతులకు హార్స్ పవర్ విద్యుత్ రూ.50కి వంటి కీలక పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందిమండల వ్యవస్థను తేవడంతో పాటు సింగిల్ విండో సొసైటీలతో రైతుబాంధవుడిగా నిలిచారు పెద్దాయన ఎన్టీఆర్ పుణ్యం, అప్పటి మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక చొరవతో మన జిల్లాకు 146 టీఎంసీల సామర్థం కలిగిన సోమశిల, కండలేరు జలాశయాలు ఏర్పడ్డాయిఎన్టీఆర్ నాయకత్వంలో సెంట్రల్ బ్యాంకు చైర్మన్‌గా, టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం నాకు లభించిందితోడేరు రెడ్డి పర్సనాలిటీ చూసి పొదలకూరు మండల ప్రజలు ఆయనకు ఓట్లు గుద్దేస్తున్నారు...కానీ మొదటి నుంచి ఆయన చేసేవి దుర్మార్గాలే అత్తగారి ఊరు వావిలేటిపాడులో దళితుల భూములు ఆక్రమించారు..ఆ పక్కనే విశ్రాంత ఉద్యోగుల స్థలాలను చెరపట్టేశాడు జెడ్పీ చైర్ పర్సన్ గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పదవులు అనుభవించి పొదలకూరు మండలానికి చేసింది శూన్యం చేసిందేమీ లేకపోగా, గతంలో మేం చేపట్టిన ప్రాజెక్టులపై కక్షకట్టి అర్థంతరంగా ఆపేశాడుఈ ప్రాంత ప్రజల పాతికేళ్ల కల అయిన సోమశిల దక్షిణ కాలువను 201419 మధ్య సాకారం చేశాం...2019లో నేను ఓడిపోగానే ఆ కాలువ పనులను అడ్డుకున్నారు సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను పూర్తి చేసి మిగిలిన గ్రామాలకు కూడా నీరు అందిస్తా గంటా రమణయ్య ఆశీస్సులతో కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయించే బాధ్యత నాది ఎవరు ఎంతకాలం బతుకుతామో తెలియదు..బతికిన కొంత కాలమైనా ప్రజలకు సేవ చేసి మంచి అనిపించుకోవాలి

# రోడ్డు ఇలా.. ప్రయాణించేది ఎలా ?

**- అధికారులు దృష్టి సారించరా..**



కోవూరు, జూలై21ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వంలో ఒకవైపు మారుమూల ప్రాంతాల్లో ఉన్న రహ దారులు సైతం కొత్త రూపు సమకూర్చు కుంటున్నాయి. అయితే నేత చీరలకు ప్రసిద్ధి గాంచిన పాటూరు- యల్లాయపాలెం రోడ్డు మాత్రం బాగుపడిన దాఖలాలు లేవు. చినుకు పడితే.. ఈ రహదారి గుండా ప్రయాణిం చాలంటే ద్విచక్ర వాహనదారులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే ఎన్నో పర్యాయాలు ఈ రహదారిపై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం శూన్యం. నిత్యం ఈ రహదారి గుండా యల్లాయపాలెం నుంచి పాటూరు మీదుగా నెల్లూరుకు బస్సులు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు వందల సంఖ్యలో ప్రయాణిస్తున్నాయి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి ఈ రహదారి విషయాన్ని పార్టీ నాయకులు తీసుకెళ్లడం జరిగింది. ప్రస్తుతం పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉన్న ఈ రహదారికి నూతన రూపు వచ్చేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


## బుచ్చిలో పర్యటించిన మెప్మా పిడి



**బుచ్చి జులై 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని మెప్మా పిడి కిరణ్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మెప్మా ద్వారా జీవనోపాధి ఏర్పాటు చేసుకున్న యూనిట్లును ఆయన పరిశీలించారు. అనంతరం కెనారా బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి పిఎం స్వానిది ద్వారా ఒక్కొక్కరికి 15000 చొపున 52 మందికి 7 లక్షలా 80 వేల రూపాయాలు రుణాలు మంజూరు చేయించారు. యూనియన్ బ్యాంకుకు వెళ్ళి సిఎం స్వనిధి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు అధికారులను కోరారు. వ్యాపారస్తులు ఈరుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ది చెందాలని సూచించారు. మెప్మా పిఎం అంకయ్య, మెప్మా సిఒ నర్మదా, ఆర్పీలు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా చెరువు నీరు విడుదల

**తాగునీరు, పశువులకు నీటి కొరతలపై గ్రామస్తులు ఆందోళన**



చేజర్ల, **జులై 21 ప్రభాతవార్త** చేజర్ల మండలం చేజర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువులో నిల్వ ఉన్న నీటిని సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే తూముల ద్వారా విడుదల చేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా చెరువు నీటిని బయటకు వదలడంతో గ్రామంలో తాగునీటి అవసరాలు, పశువుల తాగునీటి అవసరాలు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి నెలకొంటుందని వారు వాపోతున్నారు. గ్రామంలోని పెద్ద చెరువు స్థానిక ప్రజలకు, పశువులకు ప్రధాన నీటి వనరుగా ఉపయోగపడుతోంది. ముఖ్యంగా ప్రస్తుతం వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని నేపథ్యంలో చెరువులో ఉన్న నీరు గ్రామ అవసరాలకు అత్యంత కీలకమని గ్రామస్తులు చెబుతున్నారు. ఇలాంటిసమయంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా తూముల ద్వారా నీటిని విడుదల చేయడం వల్ల చెరువులో నీటి మట్టం వేగంగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో నీరు తగ్గిపోతే గ్రామంలో తాగునీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని, పశువులకు కూడా నీరు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. దీని వల్ల గ్రామ ప్రజలు, రైతులు, పశుపోషకులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ వ్యవహారంపై ఇరిగేషన్ శాఖ, గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి చెరువును పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా నీటి విడుదల జరుగుతున్న పక్షంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తూముల ద్వారా నీరు వృధాగా పోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువులోని నీటిని సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 24 న కనకదుర్గమ్మకు ఆషాడ సారె సమర్పణ



**బుచ్చి జులై 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కనక దుర్గమ్మ ఆల యంలో ఈనెల 24 వ తేది సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆషాడ సారె సమ ర్పణ కార్యక్రమంలో ఉంటుందని ఆలయ గౌరవ అధ్యక్షులు పుట్టా సుబ్రమ ణ్యంనాయుడు ,వ్యవస్థాపక ధర్మకర్త చంగల్‌రాయుడు తెలిపారు. ఈ సందర్భం గా ఆలయంలో ఆలయ కమీటి సభ్యులు, అర్చకులతో కలిసి సమావేశం నిర్వహించారు. సారె సమర్పణ నాడు చేపట్టాల్సి న కార్యక్రమాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అమ్మవారికి సారె సమర్పించువారు శుక్రవారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని రామకృష్ణానగర్‌లో వెలసి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు రావాలని కోరారు. అక్కడి నుండి కనక దుర్గమ్మ ఆలయం వరకు వచ్చి అమ్మవారికి సారె సమర్పిస్తామన్నారు. ఈ సంద ర్భంగా అమ్మవారు శాఖాంబారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని తెలి పారు. అమ్మలగన్న అమ్మ మూల పుటమ్మ కనకదుర్గమ్మకు ఆషాడం సారేను సమర్పిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. సారె సమర్పించిన వారికి తిరిగి సారె ఇవ్వడం జరుగుతుందని వారు చెప్పారు. కనకదుర్గమ్మ కార్య క్రమంలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. శాకాంబరి అలంకా రంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుంటే అంతా శుభమే జరుగు తుందన్నారు. సారే సమర్పణ కార్యక్రమానికి సహకరిస్తున్న సమరసతా వేదిక సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. తమ కోరికను మన్నించి ఎమ్మె ల్యే సారె సమర్పణ కార్యక్రమానికి విచ్చేస్తే కమీటి సభ్యులమంతా సంతోషిస్తామనితెలిపారు. ఈకార్యక్రమంలో కమీటి సభ్యులు గంజం పెంచల ప్రసాద్, కుడముల విజయ, అర్చకులు మురళీ స్వామి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు




**పొదలకూరు, జూలై 21, ప్రభాతవార్త** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పొదలకూరులోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థులకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతులు మీదుగా మెటీరియల్, ట్రంకుపెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, బెడ్ షీట్లు, కార్పెట్లు, టవళ్లు, స్వెటర్లు తదితర వస్తువుల పంపిణీ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో హాస్టళ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ పండ్ కూడా వినియోగిస్తున్నామన్నారు. ఎస్ఈఐఎల్ సీఎస్ఆర్ నిధులతో పొదలకూరులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు హాస్టళ్లు, స్కూళ్ల ఆవరణలోనూ లైట్లు ఏర్పాటు చేయించడం సంతోషమన్నారు. బాలికల వసతిగృహం ఆవరణలో కిసాన్ క్రాఫ్ట్ సంస్థ 14 మరుగుదొడ్లను నిర్మించిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా హాస్టళ్ల మరమ్మతులకు రూ.78 లక్షలు మంజూరు చేయించామన్నారు. గొలగమూడి బీసీ గురుకులంలో ఈ విద్యాసంవత్సరం నుంచి జూనియర్ కళాశాల ప్రారంభించుకున్నామన్నారు. పొదలకూరు ఎస్సీ హాస్టల్ నిర్మాణానికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లా మినరల్ ఫండ్ రూ.9 లక్షలతో ప్రహరీ నిర్మించామన్నారు. వసతి గృహాల నిర్మాణం, వసతుల కల్పన కోసం ఇప్పటి వరకు 4.60 కోట్లు మంజూరుకాగా, మరో 7 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. అందులో రూ.3 కోట్లు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో త్వరలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నానన్నారు. విద్యార్థులందరూ అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

## ఉపాదీ హామి పనుల ద్వారా లబ్దిపొందాలి



**సీతారామపురం జులై 21 ప్రభాతవార్త :** వివిజి – రాంజి ఉపాధీ హామి పనుల ద్వారా రైతులు హార్టికల్చర్ పనులను చేయించుకొని లబ్దిపొందాలని ఎపిఒ శ్యామలా పేర్కున్నారు. మంగళవారం మండలంలోనిగుండుపల్లి గ్రామంలో పర్యటించి రైతులు ఉపాధీ హామి కూలీలతో మాట్లాడారు .పండ్లతోటల పెంపకం, కూరగాయల తోటల పెంప కానికి ఉపాధీహామి ద్వారా పనులు చేయించుకొని లబ్ది పొందాల న్నారు .ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ నరసింహం ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్ రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్దులకు కిట్లు పంపిణి



**సీతారామపురం జులై 21 ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్దులకు మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్దులకు సంబందించిన 4 టిఎల్ఎం కిట్లు ఒక సిటి చైర్,ఒక ట్రైసైకిల్,మూడు విల్ చేర్లు ఎఎల్ఐ ఎంసిఒ ద్వారా ఎంఇఒ షేక్ మస్తాన్ వలి చేతుల మీదుగా ఐఆర్పి కె.విజయ్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎంఇఒ మస్తాన్ వలి మాట్లాడుతు మండలంలోని దివ్యాంగ పిల్లలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.ప్రతి మంగళవారం విద్యాశాఖ కార్యాలయంలో జరిగే ఫిజియో దెరపి సేవలను మండలంలోని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమం ఫిజియో దెరఫిస్టు చాముండేశ్వరీ,సిఆర్పి దివ్యాంగ పిల్లలు ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ-చార్జ్కి కావలిలో నిరసన



**కావలి, జులై 21 ప్రభాతవార్త :** పోటీపరీక్షల్లో అక్రమాలు అవినీతికి వ్యతిరేకంగా విద్యావ్యవస్థలో మార్పులు కోరుతూ డిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడాన్ని పట్టణంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహవ వద్ద సిపిఐ ఏఐటియుసి నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు పురుషోత్తం మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజితో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిందన్నారు. పరీక్ష నిర్వాహణలో వరుస వైఫల్యాలు అవినీతి నిర్లక్ష్యం విద్యార్థుల విశ్వాసాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోందని తెలిపారు. ప్రశ్నాపత్రం లీకేజి సూత్రదారులను కాపాడుతూ న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగానికి పాల్పడడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని పోలీస్ దౌర్జన్యాలపై స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజి కుట్రలో పాల్గొన్న దోషులను కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. లీకేజికి జవాబుదారితనం లేనందున కేంద్ర మంత్రివర్గం నుంచి ధర్మేంరద ప్రదాన్‌ను తొలగించడలో పిఎం విఫలమయ్యారని ఆయన్ని వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కావలి పట్టణ అధ్యక్ష కార్యదర్శి కె.చంద్రశేఖర్, మండ్ల వెంకటేశ్వర్లు, ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి మల్లి, అంకయ్య, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి ఎండ్లూరి ఆదినారాయణ తన్నీరు వెంకటేష్, సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి దమ్ము దుర్గాబాబు, సిపిఐ నాయకులు చేవూరు కొండయ్య సుధాకర్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాట్ల వాసు హత్య కేసులో ముద్దాయి అరెస్టు

**కావలి, జులై 21 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం, తాగేటివారిపాలెం గ్రామానికి చెందిన చాట్ల వాసు హత్యకేసులో 4వ ముద్దాయి అయిన కావలి రూరల్ మండలం, గౌరవరం గ్రామానికి చెందిన దేవరపల్లి నవీన్‌ను మంగళవారం స్థానిక డిఎస్‌పి వివి.రమణకుమార్ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు మంగళవారం తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో యువకుడి ఆత్మహత్య



**నెల్లూరు క్రైమ్, జులై 21, ప్రభాతవార్త:** వ్యాపారంలో నష్టాలు, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో, జాతీయ మీడియా ఛానల్ మాజీ పాత్రికేయుడు కే. దినేష్ మూర్తి (40) మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రవీంద్ర నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న దినేష్ మూర్తి, గతంలో ఓ జాతీయ మీడియా ఛానల్‌లో పాత్రికేయుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన క్వార్ట్జ్ వ్యాపారం చేస్తుండగా, వ్యాపార వృద్ధి కోసం పలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్నారు. అయితే, వ్యాపారంలో నష్టాలు రావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి తన స్నేహితుడికి ఫోన్ చేసి, తాను చనిపోవాలనుకుంటున్నట్లు తెలిపి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. వెంటనే ఆ స్నేహితుడు దినేష్ భార్యకు సమాచారం అందించగా, ఆమె మంగళవారం ఉదయం ఇంటికి వెళ్లి చూడగా దినేష్ విగతజీవుడిగా వేలాడుతూ కనిపించారు. సమాచారం అందుకున్న వేదాయపాలెం పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం



**నెల్లూరు, జులై 21, ప్రభాతవార్త – వైద్యం**
ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నెల్లూరు ఆపరేషన్ సర్కిల్ ఆధ్వర్యంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం మంగళవారం నెల్లూరు టౌన్ డివిజన్ పరిధిలోని కోటమిట్ట సెక్షన్‌లోని కామటి వీధి, కోరడ వీధుల్లో నిర్వహించిన కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, విద్యుత్ స్తంభాలు, లైన్లు, వీధి దీపాల నిర్వహణ, వినియోగదారులకు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలనలో గుర్తించిన కొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను స్వయంగా తెలుసుకుని, విద్యుత్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రజలు విద్యుత్ సంబంధిత సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఫిర్యాదుల పరిష్కారానికి శాఖ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. తదుపరి కోటమిట్టలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో ఏపిఎస్‌పిడిసిఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులకు డిజిటల్ చెల్లింపులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ బిల్లులను ఫోన్ పే, గూగుల్ పే, బిహెచ్ఐఎం, యుపిఐ, నెట్ బ్యాంకింగ్, ఏపిఎస్‌పిడిసిఎల్ అధికారిక యాప్ వంటి డిజిటల్ వేదికల ద్వారా సురక్షితంగా, సులభంగా చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తూ ప్రతి వినియోగదారు డిజిటల్ చెల్లింపులను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్ నశ్రుల్లా, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్దులకు ప్లేట్లు గ్లాసులు పంపిణి



**సీతారామపురం జులై 21 ప్రభాతవార్త :** మండలంలోని పండ్రంగి గ్రామంలోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 28 మంది విద్యార్దులకు అచ్చమ చారిటబుల్ ట్రస్టు సిఇఒ ఇజ్రాయిల్ ఆద్వర్యంలో అందించిన ప్లేట్లు,గ్లాసులను ఎంపిడిఒ జి . చిన్న చెన్నారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమ లో సిఇఒ కె లాజర్స్,టిడిపి గ్రామ కమిటి అద్యక్షులు పిడుగు రమేష్, సింగాల రమణయ్య, జిల్లా హ్యూమ న్ రైట్స్ అద్యక్షులు పిడతల తిరపతయ్య,ఏ జైరావు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థిని అదృశ్యం

**విడవలూరు, జులై 21 ప్రభాతవార్త:**డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన విడవలూరు మండలంలో చోటుచేసుకుంది. కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన షేక్ షర్మిల (20) ఈ నెల 18న ఉదయం విడవలూరులోని పి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాలకు వెళ్లి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం ధ్రువపత్రాలు సమర్పించింది. అనంతరం అరగంటకు కళాశాల నుంచి బయటకు వెళ్లిన ఆమె ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. చక్రి అనే వ్యక్తి తన కుమార్తెను ఎక్కడికైనా తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ యువతి తల్లి మంగళవారం విడవలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

## తల్లికి వందనంతో అమ్మకు గౌరవం



**నెల్లూరు, జులై 21, ప్రభాతవార్త – వైద్యం:** తల్లికి వందనం పథకంతో ప్రతి విద్యార్థి అమ్మకు గౌరవం, ప్రతీ, బిడ్డకు అక్షర భాగ్యం అందిస్తున్న ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఆయన నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా వారందరికి తల్లికి వందనం పథకంను వర్తింప చేస్తోందన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం ఒక్కరికే అమ్మవడి ఇచ్చిందిన్నారు. నేడు ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా, అంతమందికీ తల్లికి వందనంను కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. అదేవిధంగా 17 వేల మంది అంగన్వాడీ కార్యకర్తల పిల్లలకు కూడా ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం వర్తింపచేసిందని తెలిపారు. ఈ పథకం కింద 34,89,541 మంది బీసీ విద్యార్థులకు, 10,16,164 మంది ఓసీ విద్యార్థులకు, 13,85,962 మంది, ఎస్సీ 5,10,995 మంది, ఎస్టీ 928 మంది మైనార్టీ విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తున్నారని పేర్కొన్నారు. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం హయాంలో నిర్వీర్యం అయిన విద్యారంగాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్ గాడిలో పెట్టారన్నారు. 2019 ఎన్నికలు ముందు ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే, అంత మందికి అమ్మ వడి క్రింది ప్రతి ఒక్కరికీ 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి,అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్లో ఒక్కరికే ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం అమ్మ వడిని ఆంక్షల వడిగా మార్చి లబ్ధిదారులు సంఖ్య తగ్గించుకుంటూ వచ్చారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి పార్టీలు 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నా, అంత మంది పిల్లలకు తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరికీ 15 వేలరూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తరువాత తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతున్నా అందరికీ గత ఏడాది 67,47,190 మంది విద్యార్థులకు తల్లికి వందనం క్రింద నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ విద్యా సంవత్సరానికి తల్లికి వందనం క్రింద 34,89,541 మంది బీసీ విద్యార్థులకు, 10,16,164 మంది ఓసీ విద్యార్థులకు, 13,85,962 మంది ఎస్సీ, 5,10,995 మంది ఎస్టీ,73, 928 మంది మైనార్టీ విద్యార్థులకు బుధవారం వారి ఖాతాలలో కూటమి ప్రభుత్వం నిధులు జమ చేస్తోందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని గ్రామీణ,గిరిజన ప్రాంత అంగన్వాడీ టీచర్లు,మినీ టీచర్లు, ఆయాల పిల్లలకు కూడా తల్లికి వందనం వర్తింప చేశారన్నారు. దీంతో 17 వేల మంది అంగన్వాడీ కార్యకర్తల పిల్లలకు అంటే47,555 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగు తుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో నిర్వీర్యం అయిన విద్యా రంగాన్ని విద్యాశాఖ నారా లోకేష్ గాడిలో పెడుతున్నారన్నారు. కార్పొరేషన్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దుతు న్నారని,మంత్రి నారా లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీ నిర్వహించి దాదాపు 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం, విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్‌తో సమావేశాలు ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధిలో వారిని కూడా భాగస్వామ్యులను చేస్తుందన్నారు. దీని వల్ల ప్రభుత్వ పాఠశాలలో మరుగైన ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు.మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో తెచ్చిన మార్పులతో ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు.

## నెల్లూరులో నారాయణ నేత్ర జ్యోతి ప్రభంజనం





**నెల్లూరు, జులై 21, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరులో నారాయణ నేత్ర జ్యోతి ఉచిత కంటి వైద్య శిబిరాలు, దంత సురక్ష కార్యక్రమాలు విశేష ఆదరణతో నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవలు ఇప్పుడు పాఠశాల విద్యార్థులకు కూడా విస్తరించాయి. ఇటీవల నెల్లూరులోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కేవలం మూడు రోజుల్లోనే కళ్ళద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ కంటి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సుధా, 44 డివిజన్ ఇంచార్జి దర్శి హరికృష్ణ మాట్లాడుతూ నారాయణ నేత్ర జ్యోతి అనే ఈ ప్రోగ్రామ్‌ని డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజా సేవలో భాగంగా మార్చి 8న ప్రారంభించారని, గత నాలుగు నెలల కాలంలో దాదాపు 10,000 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి, 6,000 మందికి పైగా ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రజలు పనులు మానుకుని ఆసుపత్రికి వచ్చే ఇబ్బంది లేకుండా, ప్రతిరోజూ సాయంత్రం 4:00 నుండి 8:00 గంటల వరకు క్యాంపులు నిర్వహిస్తున్నామని, సీనియర్ డాక్టర్లతో కూడిన సుమారు మూడు కోట్ల రూపాయల అత్యాధునిక మొబైల్ వ్యాన్‌ను నేరుగా ప్రజల వద్దకే పంపుతున్నామని పేర్కొన్నారు. ఏ మెడికల్ కాలేజీలో లేని విధంగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సదుపాయాలు అందిస్తూ తమ డిపార్ట్‌మెంట్ కూడా ఎంతో సహకరిస్తోందని చెప్పారు. ఈ సేవలను స్కూల్ పిల్లలకు కూడా విస్తరించడంలో భాగంగా గత శనివారం వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో మొదటిసారి క్యాంప్ నిర్వహించి, కేవలం మూడు రోజుల్లోనే విద్యార్థులకు ఉచితంగా కళ్ళద్దాలు అందజేశామని, పిల్లలకు స్కూల్ పోకుండా ఆటంకం లేకుండా ప్రతి డివిజన్‌లోని పాఠశాలలను ప్లాన్ చేసి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వివరించారు. సొంత నిధులతో సమాజ శ్రేయస్సు కోసం ఆలోచిస్తూ, వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ పొంగూరు నారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వెంకట్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నెల్లూరు, జులై 21, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరులోని 33/11కేవీ వైఎంసిఏ సబ్ స్టేషన్‌లోని 11 కెవి సండే మార్కెట్ ఫీడర్ నందు కన్స్ట్రక్షన్ పనుల కారణంగా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ట్రంక్ రోడ్డు, మంగలి వీధి, మూర్తి హాస్పిటల్ ఏరియా, లక్కీ సెంటర్, కళ్యాణ్ సదన్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ శ్రీధర్ వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు.

## మాముడూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**చేజర్ల, జులై 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో మాముడూరు, తూర్పుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు, ఏపీ ఎయిమ్స్ యాప్ గురించి అవగా హన కల్పించారు. రైతులకు ఉపయోగకరంగా ఉండే యాప్‌ని ప్రతి రైతు డౌన్లోడ్ చేసుకుని వారి యొక్క సందేహాలను తెలుసుకోవాలని సూచించారు. రైతులు పంట సాగు చేసుకునేటప్పుడు ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు ఏపీఎఫ్ఆర్‌లో నమోదు చేసి ఐడీని పొందాలని తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం చేసే రైతులకు ఎరువుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం అర్హుల జాబితా పై కసరత్తు



**గూడూరు, జులై 21, ప్రభాతవార్త** తల్లికి వందనం అర్హుల జాబితా పై జడ్పీ డిప్యూటీ సిఈవో బ్రహ్మయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో పెండింగ్‌లో ఉన్న జాబితాను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. గూడూరు మండల పరిధిలో సుమారు 68 పెండింగ్‌లో ఉన్నాయని, త్వరిత గతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ గ్రామ పరిధిలోని సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోటు పాలెం, నెల్లటూరు, దివిపాలెం, మిట్టాత్మకూరు, తదితర ప్రాంతాల్లో తల్లికి వందనం జాబితా పై ఆరా తీశారు. పెండింగ్‌లో ఉంటే త్వరగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మధుసూదన్ రావు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో రెండవ రోజు నల్ల బ్యాడ్జీలతో దస్తావేజు లేఖర్ల నిరసన



**ఉదయగిరి, జులై 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో రెండో రోజు రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట దస్తావేజులేఖరులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబరు 396 వల్ల దస్తావేజు లేఖరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. దస్తావేజు లేఖరుల ఉపాధిపై వేటు ప్రజల ఆస్తుల భద్రతకు ముప్పు అని అన్నారు. జీవో నెంబరు 396ను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

## బోరు వేశారు.. మోటారు మరిచారు..!



**ఉదయగిరి, జులై 21, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో గల వెంకట్రావుపల్లి హరిజన కాలనీ నందు గత మూడు సంవత్సరాల కిందట బోరు వేశారు. మోటారు మరిచారు. అలాగే ఈ హరిజన వాడ కాలనీ ఏర్పడి 15 సంవత్సరాలు కావస్తుంది. ఇక్కడ ఎస్సీలు, ఎస్టీలు బీసీలు 30 కుటుంబాలు నివసిస్తున్నాయి. కానీ ఈనాటికి రోడ్డు సౌకర్యం గాని అలాగే కరెంటు సౌకర్యం గాని బోరు మోటార్లు బిగించడం గాని ఈనాటికి చేయలేదు. తాగే దానికి నీళ్లు కూడా లేక నీళ్లు రామచంద్ర అని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. మాకు దాహాన్ని తీర్చండి అంటూ కాలనీ వాసులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చొరువ చూపి అక్కడ వేసినటువంటి బోరుకు మోటార్లు బిగించి నీటి సదుపాయాన్ని కల్పిస్తారని కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డికి ఘన సత్కారం



**ఉదయగిరి, జులై 21, ప్రభాతవార్త :** ఉదయగిరి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మార్నేని రామ కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు అదనపు బస్సు సౌకర్యం కల్పించినందుకు సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆత్మకూరు- వయా చాకలకొండ మీదుగా పామూరు వరకు కొత్త బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై సురేష్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లంపాటి సుదర్శన్, చల్లా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా పల్లకి సేవ




**కోవూరు, జూలై21ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరా జాచా ర్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబ ద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లిపత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్ర మాన్ని కన్నులపండువగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువు : కాకాణి పూజిత"



**వెంకటాచలం జులై 20 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని వి ఆర్ సి కూడలి వద్ద కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, హత్యలు, అత్యాచారాలు, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళలను వివస్త్రలను చేసే గుంటూరు, బద్వేల్ లాంటి సంఘటనలు సంభవిస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కోడూరు కల్పలతా రెడ్డి , జోనల్ మహిళా ప్రెసిడెంట్ మోయిళ్ళ గౌరీ , వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ సునంద , ఎంపీపీలు, జడ్పిటిసిలు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాళ్ళు, మహిళా సంఘాల నేతలతో కలిసి నిరసన తెలియజేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం అందజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత గారు కాకాణి పూజితమ్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపిన మహిళలు కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువు మహిళా సాధికారత ప్రచారాలకే పరిమితం, ఆచరణలో శూన్యం కూటమిపాలనలో దాడులు, దౌర్జన్యాలు, అఘైత్యాలు జరుగుతుంటే బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు సరికావు మహిళపై జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ కూటమినేతలంతా తలదించుకుని క్షమాపణలు చెప్పాలి మహిళలకు రక్షణ కల్పించింది జగనన్న మాత్రమే, మహిళలు స్వేచ్ఛగా తిరగ గలిగారు పూజితమ్మ మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు రక్షణ కరువైందని వైఎస్సార్సీపీ నాయకురాలు కాకాణి పూజిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఐదుగురు మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఈ దారుణాలు పరాకాష్టకు చేరాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన కాకాణి పూజిత: కూటమి పాలన మొదలైనప్పటి నుంచి మహిళలకు భద్రత లేకుండా పోయిందని, రోజూ నాలుగైదు మంది మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని టీవీలు, మీడియా మరియు ఫోటోలు, వీడియోల ద్వారా రోజూ చూస్తూనే ఉన్నామని తెలిపారు.వేదికలెక్కితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు బ్రహ్మాండంగా ఉపన్యాసాలు దంచుతారని... "మహిళలపై చెయ్యేస్తే అదే ఆ మనిషికి ఆఖరి రోజు" అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడతారని ఎద్దేవా చేశారు. బాధితులకు అండగా మేముంటే.. ప్రభుత్వం మాత్రం కప్పిపుచ్చే యత్నం చేస్తోంది:గుంటూరులోని బాధితురాలికి ధైర్యం చెప్పడానికి మాజీ మంత్రి విడదల రజిని, వరుదు కల్యాణి, స్థానిక మేయర్ భాగ్యలక్ష్మి, హారిక, నూరి ఫాతిమాతో పాటు పలువురు మహిళా నేతలతో కలిసి వెళ్లి మే మంతా సదరు మహిళకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి వచ్చాము,బాధిత మహిళను పరామర్శించడానికి ప్రభుత్వం వైపు నుంచి ఒక్కరు కూడా వెళ్లకపోవడం శోచనీయమని విమర్శించారు. కనీసం జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో సమాచారం తెలుసుకోవడం గానీ, బాధితురాలిని పరామర్శించడం గానీ, ఘటనపై స్పందించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.వరుస ఘటనలు.. మిన్నంటిన అరాచకాలు: రాష్ట్రంలో ఒకటా రెండా.. చెప్పుకుంటూ పోతే వేల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయని పూజిత ఆవేదన వ్యక్తం చేశారు.కళావతమ్మ మృతి, తిరుపతమ్మ మృతి, గంగమ్మ లాకప్ డెత్ వంటి దారుణ ఘటనలను ఆమె ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాలో ఒక ఎరుకుల వర్గానికి చెందిన మహిళపై దాడి చేసి, వివస్త్రను చేసిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన ఘటనపై చూపించిన కనీస కదలిక ,నెల్లూరు జిల్లాలోని ఎరుకుల మహిళ కేసులో ఎందుకు చూపించలేదని ఆమె ప్రభుత్వాన్ని నిలదీ శారు. " విమర్శించారు,నిందితులను కేవలం రిమాండ్‌కు తరలించి.. తాము చర్యలు తీసేసుకున్నామని కూ టమి ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందని ఆమె మండిపడ్డారు. గుంటూరులో కూడా అదే తరహా డ్రామా నడుస్తోందని విమర్శించారు. "ఏం చేసినా ఆ బాధితురాలు అనుభవించిన అవమానానికి, వేదనకు ఎవ్వరూ జవాబు చెప్పలేరు" అని కాకాణి పూజిత ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి:మహిళలందరూ ఎంతో దిశ యాప్‌లు మూలనపడిపోయాయని, దిశ చట్టాలను పక్కనబెట్టే శారని, మహిళా పోలీసులు కూడా కనిపించడం లేదని విమర్శించారు. జరుగుతున్న దారుణాలను చూస్తుంటే కడుపు మండిపోతోందని అన్నారు.మహిళా నేతల మౌనంపై ప్రశ్నించిన పూజిత:కూటమిలో ఉన్న మహిళా నాయకులు, మహిళా హోం మంత్రి కనీసం ఈ ఘటనపై స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. అధికారంలో ఉన్నంత మాత్రాన ఆత్మసాక్షికి కూడా సమాధానం చెప్పుకోలేరా అని ప్రశ్నించారు. ఒక మహిళగా ఈ అన్యాయాన్ని చూసి కూడా మీ మనసు ఎలా ఒప్పుకుందో చెప్పాలని నిలదీశారు,

## హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఎస్ఐ ఉమాశంకర్



**బుచ్చి జులై 21 ప్రభాతవార్త :** హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణం బస్టాండ్ కూడలిలో ఆయన వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలకు చలానాలు విధించారు. మద్యం త్రాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు అతి వేగంగా ప్రయాణాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఉద్యోగుకులకు సహ'కారం'
**– జీతాల చెల్లింపులో జాప్యం**

**కోట, జూలై 21 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగం అభివృద్ధిలో భాగంగా రైతులకు విరివిగా రుణాలు అందజేసేందుకు ఏర్పడిన సహకార సంఘాలు నేడు రైతులకు చేయూతనివ్వలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. జవసత్వాలు కోల్పోయి నామమాత్రపు సేవలకే పరిమితమయ్యాయి. వీటి పునరుత్తేజానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కసరత్తు మొదలుపెట్టాయి. నెల్లూరు జిల్లాలో 88 సహకార సంఘాలు ఉన్నాయి. ప్రభుత్వం హెచ్ఆర్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.సాధారణంగా సొసైటీ లాభాల్లో 30 శాతమే జీతాలకు వినియోగించాలి. హెచ్ఆర్ విధానంతో లోటు జీతాలను ఆఫ్కాబ్ సహకార బ్యాంకులు చెల్లిస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ విధానం అమలు చేయడంతో నెల్లూరు జిల్లాలో 50 శాతం సహకార సంఘాల ఉద్యోగు లకు ఈనెలలో నేటి వరకు జీతాలు అందుకోలేని స్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ కష్టాలను తొలగించాలని సహకార ఉద్యోగులు కోరుతున్నారు.

## ఊనుగుంటపాలెంలో మహిళ ఆత్మహత్య



**కోట,జూలై 21 ప్రభాతవార్త :** కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ గిరిజ (30) మంగళవారం తన ఇంట్లో ఆత్మహ్యకు పాల్పబడిందని ఎస్.ఐ పవన్‌కుమార్ చెప్పారు. ఎస్.ఐ. పవన్‌కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.విద్యానగర్‌లోని ప్రకాశం కాలనికి చెందిన గిరిజ ఊనుంటపాళెంకు చెందిన శేఖర్ అను యువకుడుని గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రేమించి పేళ్లి చేసుకుంది. ఆమేరకు వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంట్లో భార్య,భర్త మధ్య మరస్పర్దలు రావడంతో గిరిజ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందింది. ఆమేరకు మృత దేమాన్ని కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.పవన్ కుమూర్ చెప్పారు.

## ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ




**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** నెల్లూరు జిల్లా వ్యవసాయ పరిశోధనా స్థానం ఆకుతోట వద్దనున్న (ఏఆర్ఎస్) లో మంగళవారం శిక్షణ మరియు సందర్శన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్య వాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ అధికారులు మరియు ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులు, సమతుల్య ఎరువుల వినియోగం, పంటల యాజమాన్య పద్ధతులపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానంపై వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లకు సవివర శిక్షణ అందించారు. రైతుల నమోదు, ఎరువుల నిల్వల నమోదు, విక్రయాల నమోదు, తక్షణ పర్యవేక్షణ, పారదర్శక పంపిణీ విధానం, యాప్ వినియోగంలో పాటించాల్సిన విధానాలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారాలపై వివరించారు. అనంతరం వింజమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శేషగిరిరావు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు–1985లోని ముఖ్యమైన నిబంధనలను డీలర్లు, వ్యవసాయ అధికారులకు వివరించారు. ఎరువుల అనుమతి పత్రాల విధానం, నిల్వ, విక్రయ నిబంధనలు, నిల్వ వివరాల నమోదు, ధరల ప్రదర్శన, ఎరువుల నాణ్యత ప్రమాణాలు, తనిఖీ విధానం, నమూనాల సేకరణ, నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించారు.

**– పంటల బీమాపై రైతులకు భరోసా..** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతుల ఆర్థిక భరోసా కోసం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద అర్హత కలిగిన రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, అధిక వర్షాలు, కరువు, తుఫానులు, ఇతర కారణాల వల్ల పంట నష్టం సంభవించినప్పుడు రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు పంటల బీమా పథకాలు ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు సమీప రైతు సేవా కేంద్రాలు, బ్యాంకులు లేదా సంబంధిత మార్గాల ద్వారా నిర్ణయించిన గడువులోపు పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు. పంటల బీమా నమోదు విధానం, చెల్లించాల్సిన ప్రీమియం వివరాలు, పంట నష్టం సంభవించినప్పుడు పరిహారం పొందే విధానం గురించి వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఏడిఏలను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వినీత, పొదలకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రసన్న రాజేష్, ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు సంచాలకులు ఉషారాణి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పవన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల సహాయ వ్యవసాయ సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ప్రతి మండలం నుండి ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## 24న ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పిటీఎం



**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 24వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ (పిటీఎం) నిర్వహిస్తున్నట్లు నెల్లూరు రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీ. శైలేంద్ర కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా పిటీఎంలో భాగంగా మండల పరిధిలోని ప్రతి పాఠశాలను ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు సందర్శిస్తారని చెప్పారు. తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహిస్తారని, తల్లిదండ్రులు చేత డోనార్ యాప్‌ను డౌన్లోడ్ చేయిస్తారని వెల్లడించారు. తమ శక్తి కొలది మొత్తాన్ని లేదా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కొరకు ఆ యాప్‌లో నమోదు చేయిస్తారు. అదే విధంగా అన్ని పాఠశాలల్లో ఇప్పటికే ఏర్పాటు చేయబడిన ఐఎఫ్‌పి/స్మార్ట్ టివిలలో వీడియోలను ప్రదర్శిస్తారు. తల్లికి వందనంకి సంబంధించి షెడ్యూల్ ఖరారు అయింది గనుక జూన్ 30లోగా పాఠశాలల్లో, కళాశాలల్లో నమోదైన 1 నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం మొత్తాన్ని జమ చేయబడుతుందన్నారు. జూలై నెల ఒకటవ తేదీ తరువాత నమోదైన 1 నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండవ దశలో తల్లికి వందనం నిధులు జమవుతాయన్నారు. ఆధార్ లేని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు వెంటనే ఆధార్‌ను నమోదు చేయించుకుని స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ కార్యాలయానికి హాజరై వెల్ఫేర్ అసిస్టెంట్ సహాయంతో తల్లికి వందనం పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు విధిగా లీప్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని రిజిస్టర్ అయితే తల్లికి వందనంకు సంబంధించిన సమాచారం అదేవిధంగా విద్యా సమాచారం కూడా ఎప్పటికప్పుడు ఆ యాప్‌లో కనిపిస్తుందన్నారు. ఆ దిశగా తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు.

## గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ పై చర్యలు తీసుకోండి
**– భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్**



**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ను కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాటాడుతూ ఇటీవల జరిగిన ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో విపరీతమైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత ఏర్పడిందని, అలాగే కోట్లాదిమంది భారతీయులు గ్యాస్ సమస్యతో సతమతమయ్యారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో కూడా అనేక హోటళ్ళను మూసివేయడం జరిగిందని గ్యాస్‌కు విపరీతమైన డిమాండ్ పెరిగిపోవడంతో బ్లాక్ మార్కెటింగ్ ప్రారంభమైందన్నారు. నాటి నుంచి నేటి వరకు నెల్లూరు జిల్లాలో యదేచ్ఛగా గ్యాస్ సిలిండర్‌లు బ్లాక్ మార్కెటింగ్ జరుగుతుందని దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి డొమెస్టిక్ గ్యాస్ వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందేలాగా కృషి చేయాలన్నారు. డొమెస్టిక్ సిలిండర్లను హోటల్ లకు ఇతర వ్యాపార సంస్థలకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న ఏజెన్సీలపై చర్య తీసుకోవాలని అలాగే హోటళ్ళు, క్యాటరింగ్ సంస్థలు ఇతర సంస్థలలో గృహ అవసరాలకు వాడే సిలిండర్లను గృహ అవసరాలకే వాడే విధంగా చూడాలని, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న హోటళ్ళు ఇతర సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బాలాజీ నగర్ 11వ అడ్డరోడ్డు నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న సుజాత టిఫిన్ సెంటర్ యాజమాన్యం ప్రతిరోజు పదుల సంఖ్యలో డొమెస్టిక్ సిలిండర్లను బహిరంగంగా నడివీధిలోనే పెట్టి వంటకు వినియోగిస్తున్న సందర్భాన్ని ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు కళ్ళు తెరిచి దోషులను విచారించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్యాస్ కొరత సమయంలో అన్ని హోటళ్ళు వ్యాపార సంస్థలలో విపరీతంగా పదార్థాల రేట్లు పెంచారని ప్రస్తుతం ఆయా రేట్లను తగ్గించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దద్దోలు పవన్ తేజ గౌడ్, కందుకూరు శ్రీనివాస తేజ, కె వి. సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలన



**పాటూరు(కోవూరు) జూలై21ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు పంచాయతీ పల్లిపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈవో–2 వై. చెంచు లక్ష్మమ్మ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వండే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పేదల ఆకలికి అండగా అన్నా క్యాంటీన్



**వింజమూరు, జూలై 21, ప్రభాతవార్త :** పేదల పాలిటి ఆకలి తీర్చే అన్నపూర్ణగా అన్న క్యాంటీన్ ఉపయోగపడుతుందని మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి తెలిపారు. మంగళవారం వింజమూరు లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ పథకం మంచి ఆదరణ పొందుతుందని ఆయన అన్నారు. ఈ క్యాంటీన్ ద్వారా వందలాది మంది పేదలు ఆకలి తీర్చుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగానే స్థానిక తెలుగుదేశం నాయకులు తిరుపతి ఆచారి తన పుట్టినరోజును పురస్కరించుకొని క్యాంటీన్‌కు వచ్చే పేదలకు ఉచితంగా భోజనాన్ని అందించాలని సంకల్పంతో వచ్చిన వారందరికీ తన సొంత సొమ్మును హెచ్చించి అన్నా క్యాంటీన్ టికెట్లను అందజేశారు. ముఖ్యంగా కూలీలు ఆటో డ్రైవర్లు నిర్మాణ కార్మికులు విద్యార్థులు వైద్యం కోసం వచ్చే బయట వ్యక్తులు తృప్తిగా భోజనం చేశారు. క్యాంటీన్లో భోజనంతోపాటు స్వీట్ కూడా అందజేశారు. ఆచారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్‌లు అన్నా క్యాంటీన్ల నిర్వహణ ఖర్చుతో కూడిన విషయమైనప్పటికీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అన్నా క్యాంటీన్ పథకము చేపట్టి ఆకలి లేని గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు, ఎమ్మెస్ నాయుడు, చేబ్రోలు వసంతరావు, షేక్ షరీఫ్, ఎం రాయుడు, కటకం ప్రసన్నకుమార్, ముంతా శ్రీనివాసులు, అంచురి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## కెడి పల్లి పీర్ల చావిడి భూముల ఆక్రమణ



**అనంతసాగరం,జులై21,ప్రభాతవార్త :** అనంతసాగరం మండలంలోని కచ్చిరిదేవరాయపల్లి గ్రామంలోని పీర్లచావిడి భూములు సర్వే నెంబర్ 584లో 1.75 ఎకరాల ఇనాం భూములు ఉన్నాయని వాటిని ముగ్గురు వ్యక్తులు ఆక్రమిం చుకున్నారని గ్రామానికిచెందిన ముస్లిం నాయకులు షేక్ ఇమామ్‌సాహెబ్,షేక్ మహబూబ్‌బాషా,షేక్ పెద్ద మహబూబ్‌బాషా, అస్గర్‌బాషాలు ఆరోపిం చారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ పురాతన కాలం నుంచి ఈభూమిపై వచ్చే ఆదాయంతో ప్రతి సంవత్సరం గ్రామ ముస్లింలు పీర్ల పండుగ చేసుకుంటామన్నారు. ఈ భూమి వక్ఫ్‌బోర్డు పేరుమీద ఉన్నాయన్నారు. భూముల ఆక్రమణపై మండల తహసిల్దార్‌వీర వసంతరావుకు సోమవారం వినతిపత్రం అందజేశామన్నారు. విచారణ చేసి న్యాయం చేస్తామని తహసిల్దార్ తెలిపారన్నారు.

## గురుకుల పాఠశాలను కొనసాగించాలంటూ ఆందోళన




**కోట, జూలై 21 ప్రభాతవార్త :** కోటలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించాలంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. మంగళవారం స్థానిక గురుకుల పాఠశాల వద్ద విద్యార్థులు తమ పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంతో దూరం నుంచి చదువుకోవడానికి పాఠశాలకు వచ్చామని చెప్పారు. ఉన్నట్టుండి పాఠశాలను మూసేయడం సరికాదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కోటలో ఐటిఐ శిక్షణ కేంద్రం కోసం దళిత విద్యార్థులు చదువుతున్న పాఠశాలను రద్దు చేయించడం మంచిది కాదన్నారు. ఐటిఐ శిక్షణ కేంద్రం కోటకు రావడానికి తాము వ్యతిరేకం కాదని చెప్పారు. నియోజకవర్గంలో ఎన్నో భవనాలు ఖాళీగా ఉన్నాయని, ఆ భవనాల్లో ఐటిఐ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. ఈ పాఠశాల ఎంతో చరిత్ర కలిగినదని విద్యార్థులు గుర్తు చేశారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

బిట్రగుంట జూలై 21 ప్రభాతవార్త కావలి రైల్వే స్టేషన్ నందు డౌన్ లూప్‌లైన్‌లో మంగళవారం సుమారు 40,45 సంవత్సరముల వయస్సు కలిగిన గుర్తుతెలియని మగ వ్యక్తి రైలు క్రింద తల పెట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు జిఆర్‌పి పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి తెలుపు, బ్లూ కలర్ నిండు చేతుల చొక్కాపై చెక్స్ డిజైన్ కలదు మరియు నలుపు రంగుల నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. కావున పై వ్యక్తి ఆచూకీ తెలిసినవారు కావలి రైల్వే పోలీసులను సంప్రదించగలరు. పై కేసును కావలి జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రమణయ్యను పరామర్శించిన మాజీ మంత్రి ప్రసన్న



**కొడవలూరు, జులై 21 ప్రభాతవార్త:** కొడవలూరు మాజీ ఎంపీటీసీ నక్కా తిరుపతమ్మ భర్త నక్కా రమణయ్య (చిన్న) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో నెల్లూరులోని నారాయణ ఆసుపత్రిలో శస్త్రచికిత్స అనంతరం చికిత్స పొందు తున్న రమణయ్యను మాజీ మంత్రి, వైకాపా రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామ ర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైదు్యలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట వైకాపా రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకుడు వీరి చలపతిరావు, వైకాపా నాయకుడు దేవిరెడ్డి సాయిరెడ్డి ఉన్నారు.

## తల్లికి వందనంతో విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక భరోసా
**:నాపా వెంకటేశ్వర్లు నాయుడు**



**కొడవలూరు,జులై 21 ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధులు నేడు అర్హులైన తల్లుల ఖాతాల్లో జమ కానున్నాయని కొడవలూరు మండల టీడీపీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు తెలిపారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కోవూరు నియోజకవర్గంలోని వందలాది మంది విద్యార్థుల కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల చదువుకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు 'తల్లికి వందనం' పథకం దోహదపడుతుందని తెలిపారు.

## ఉద్యానవన పంటలపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, జూలై21ప్రభాతవార్త :** రైతులు, మహిళా రైతులు తమకున్న పొలంలో ఉద్యానవన పంటలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని టెక్నికల్ అసిస్టెంట్ సాధిక్ పేర్కొన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో మంగళవారం రైతులు, మహిళా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీబీ జీ రామ్‌జీ పథకం ద్వారా అర్హత కలిగిన రైతులకు మామిడి, నేరేడు, జామ చెట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలువ గట్ల మీద ఈ పండ్ల మొక్కలను పెంచుకుంటే భవిష్యత్తులో వారికి ఉపయోగం కూడా ఉంటుందని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కోవూరు, జూలై21ప్రభాతవార్త :** కోవూరులోని సాయిబాబా గుడి సమీపంలో చెట్ల పొదల్లో మంగళవారం తెలవారుజామున గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటనా స్థలాన్ని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై ముత్యాలరావులు పరిశీలన చేపట్టారు. ఇప్పటికే ఈ వ్యక్తి చనిపోయి సుమారు మూడు నాలుగు రోజులు అవుతుందని, పూర్తిగా డీకంపోజ్ అయిందని సీఐ తెలిపారు. ఈ మేరకు శవ పంచనామా నిర్వహించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు తల్లులు ఖాతాల్లో తల్లికి వందనం జమ



**కావలి, జులై 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకం ద్వారా నేడు తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు ఎంపిడిఓ ముజఫర్ రహీం, ఎంఈఓ బండి గోవిందయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపిడిఓ కార్యలయంలో వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లిఖాతాలో ఈ పథకాన్ని జమ చేయడానికి సర్వం సిద్దం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండవసారి తల్లికి వదదనం పైకాన్నిజమ చేస్తున్నట్లు తెలిపారు.

వార్తకు స్పందన

## బోగోలు ప్రధాన రహదారుల పనులు వేగవంతం



**బిట్రగుంట జూలై 21 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారుల మరమ్మతులు నత్తనడకన సాగుతున్నాయంటూ ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చేందుకు కంకర వేసినప్పటికీ తదుపరి పనులు పూర్తి చేయకుండా రోజులు గడవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుపై చెల్లాచెదురుగా ఉన్న కంకర కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అధికారులు పరిశీలించి, రహదారి మరమ్మతు పనులను వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## వేలం ద్వారా దేవాలయ భూములు కొన్నవారికి హక్కులు కల్పించాలి


**బిట్రగుంట జూలై 21 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని సర్వే నెంబర్ 196లో6.54 ఎకరాల చెన్నకేశవ స్వామి దేవాలయ భూములను కొన్న లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసినందుకు హక్కులు కల్పించాలని మండల తాసిల్దార్ ఎస్ శ్రీనివాసులు రెడ్డికి మంగళవారం ఆ గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. ఆ వినతి పత్రం ఉన్న వారి పేర్కొంటూ తాము వేలం ద్వారా కొన్న భూములకు 2018 వ సంవత్సరం వరకు కొంతమంది రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆ తరువాత 2019 సంవత్సరం నుండి రిజిస్ట్రేషన్ను జరగకుండా వీటిని మాన్యం భూములను నిలిపివేశారన్నారు. దీనివల్ల క్రయవిక్రయాలు జరగాలన్న, వాణిజ్య బ్యాంకుల నుండి ఉన్న ఋణసదుపాయం పొందాలన్న ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. దీంతో కొందరు వాళ్ల పిల్లలను ఉన్నత చదువులు చదివించలేక వివాహాలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయమై గతంలో కూడా మీ దృష్టికి తీసుకొచ్చామని ఇకనైనా దీనిపైన తమరు దృష్టి సారించి దేవాలయ శాఖ అధికారులు, రిజిస్ట్రేషన్ అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కొండ బిట్రగుంట దేవస్థానం హుండీ లెక్కింపు



**బిట్రగుంట జూలై 21 ప్రభాతవార్త** కొండబిట్ర గుంట గ్రామం నందు స్వయంభుగా వెలసివున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగినది. అందులో 4 నెలల 12 రోజులుకు గాను 25,51,171/ లు వచ్చినది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ మాలా ద్రి చైర్మన్, మరియు ధర్మకర్త మండల సభ్యులు, కార్య నిర్వహణ అధికారి. అరవ రాధాకృష్ణ , ఇన్స్పెక్టర్ , రాజు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు వైద్యులు సహకరించాలి



**కోవూరు, జూలై21ప్రభాతవార్త :** క్షయ వ్యాధిని పూర్తిస్థాయిలో నివారించేందుకు వైద్యులు కూడా సహకరించాలని ఎయిడ్స్, టీబీ, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం. ఇనమడుగు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగలవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్షయ నివారణకు గానూ 100 టీబీ ముక్తియార్ భారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే షుగర్, హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులకు తప్పనిసరిగా స్పుటమ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఇక్కరికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోగికి సంబంధించిన ఫోన్ నెంబర్‌ను తప్పనిసరిగా రికార్డులో నమోదు చేయాలన్నారు. ఆయన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రయోగశాలలో జరుగుతున్న పలు పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, తదితరులు ఉన్నారు.

## రేపు రాపూరులో ఆర్టీసి ఉద్యోగులకు మెగా వైద్యశిభిరం




**రాపూరు,జూలై21ప్రభాతవార్త :** రాపూరు ఆర్టీసి డిపోలో పనిచేసే ఉద్యోగులకు ఈ నెల 23వ తేది గురువారం ప్రత్యేక మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ అనీల్ కుమార్ మంగళవారం తెలిపారు. ఆర్టీసి జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డి సౌజన్యంతో నెల్లూరులోని కిమ్స్ అసుపత్రి ,ఆయుష్ ఆసుపత్రి, రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్యశిభిరం రాపూరు ఆర్టీసి డిపో ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో ఆర్టీసి ఉద్యోగులకు సాధారణ ఆరోగ్య పరిక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత ప్రాథమిక పరిక్షలు, ఇతర ఆరోగ్య పరిక్షలు నిర్వహించి నిపుణులైన వైద్యులు అవసరమైన వైద్య సలహాలు అందిస్తారన్నారు. ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ప్రతి ఉద్యోగి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

## కావలి రెడ్‌క్రాస్‌కు పలువురు దాతలు విరాళాలు



**కావలి, జులై 21 ప్రభాతవార్త :** కావలి రెడ్‌క్రాస్ నిర్మిస్తున్న క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం నిర్మాణం కోసం మంగళవారం పలువురు దాతలు విరాళాలను అందజేయడం జరిగింది. వాసవి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఒక లక్ష ఎనబై వేల రుపాలయు విరాళాన్ని రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డాక్టర్ బెజవాడ రవికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, సోమిశెట్టి శ్రీనివాసులు, శ్రీరామమూర్తి,సిహెచ్ నాగేశ్వరావులు మాట్లాడుతూ తమ సభ్యులు 17మంది పదివేల రుపాయల చొప్పున ఇద్దరు రూ.5వేల రుపాయలు చొప్పున మొత్తం లక్ష 80వేల రుపాయలు కాన్సర్ నిర్ధారణ కేంద్రం నిర్మాణం కోసం వినియోగించాలని కోరారు. అమరా సుబ్బారావు రూ.70వేలు విలువగల ఆక్సిజన్ బ్యాంకుకు అందజేశారు. సాయిషా దంత వైద్యశాల నిర్వాహకురాలు మంజుష, రాకేష్ దంపతుల తమ కుమారెత సాయిషా 6వ జన్మదినాన్ని రెడ్‌క్రాస్ తలసేమియా డేకేర్ సెంటర్‌లో రక్తమార్పిడి చేయించుకుంటున్న చిన్నారుల మద్య జరుపుకోవడంతో పాటు, తలసేమియా కేంద్ర నిర్వహణకు పదివేల రుపాయలు విరాళం అందజేశారు. దాతలకు రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఛైర్మెన్ డి.రవిప్రకాస్, వైస్‌ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి, కోశాదికారి అరికట్ల మదుసూదన్‌రావు, పాలకమండలి సభ్యులు, తలసేమియా డేకేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీదర్ ధన్యవాదలు తెలిపారు.

## పేద కుటుంబానికి అండగా జనసేన నాయకులు



**కావలి, జులై 21 ప్రభాతవార్త :** రూరల్ మండలం గుమ్మడి బొందల గ్రామానికి చెందిన వలపర్ల తిరుపతిరావు గత కొద్దిరోజులు క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండుకాళ్ళు విరిగిపోయి మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకొన్న జనసేన పార్టీ నాయకులు సిద్దు గుమ్మడి బొందల గ్రామానికి మంగళవారం వెళ్ళి వలపర్ల తిరుపతిరావుని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు పదివేల రుపాయలు ఆర్థికసాయాన్ని అందజేయడం జరిగింది. పాఠశాలకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న పిల్లలకు సైకిల్స్ అందించి తిరుపతిరావు కుటుంబసభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేంద్ర నాయకుడు, మనోజ్, చిన్నా, విష్ణు సలీం, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి దేవి అలంకరణలో రుక్మిణి దేవి



**కలువాయి జులై 21 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వెలసివున్న శ్రీరుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు 26 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామి వారికి విశేష అలంకరణ శ్రీ రుక్మిణి అమ్మవారు శాకాంబారి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు ఆలయం వద్దకు చేరుకొని స్వామి అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.ఉభయకర్తల ఇంటి వద్ద నుండి మంగళవాయిద్యాలతో సాంప్రదాయ బద్దంగా స్వామి అమ్మవార్లకు సారె సమర్పించారు.ఈకార్యక్రమానికి ఉభయర్తలుగా కామిశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి,కామిశెట్టి శ్రీనివాసులు,కామేశ్వరీ, బియ్యపు శ్రీనివాసులు ,సౌబాగ్యలక్ష్మీ దంపతులు కుటుంబసభ్యులు వ్యవహారించారు.ఈనెల 21 నుండి 26 వరకు స్వామి వారికి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కృష్ణం హజరత్‌బాబు, కోశాధికారి నటకల కిషోర్,కమీటి సభ్యులు తెలిపారు.

## మెగా పీటీఎం విజయవంతం చేయాలి

**కోవూరు, జూలై21ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 61 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 24వ తేది జరగనున్న మెగా పీటీఎంను విజయవంతం చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మంగళవారం మెగా పీటీఎంపై ప్రత్యేక సూచనలు చేశారని, దానికి అనుగుణంగా సచివాలయ ఉద్యోగులు తల్లికి వందనం అర్హత కలిగిన ప్రతి తల్లి ఖాతాలో నిధులు జమ అయ్యేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు తప్పక హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రహీమ్ ఉన్నారు.



## కులమతాల మధ్య చిచ్చుపెట్టే సంస్కృతి టిడిపిదే
## కావలి వైసిపి ఎస్‌సి సెల్ నేతలు

**కావలి, జులై 21 ప్రభాతవార్త** :కుల మ తాలు మధ్య చిచ్చు పెట్టి వారిపై అక్రమ కేసులు బనాయించడం టిడిపికి వెన్నతో పెట్టిన విద్య అని కావాలి వైసిపి ఎస్‌సి సెల్ నేతలు తెలియజేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసిపి జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, వైసిపి నేతలు అక్కిలిగుంట మల్యాద్రి పరుసు మాల్యాద్రి తదితరులు మాటాడారు. చాట్ల వాసు హత్య కేసును రాజకీయం చేయడం దుర్మార్గమైన చర్యఅని వారి కుటుంబానికి సంబంధించిన వ్యవహారం అని తెలిపారు. టిడిపి నేతలు ఈ విషయంలో ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని తెలిపారు. వాసు హత్య కేసు విషయంలో కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలువురు ఎస్‌సిలపై దాడులు చేయడమే కాకుండా వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. చాట్ల వాసు మృతి దురదృష్టకరమని ఆ కుటుంబానికి సంతాపం తెలియజేస్తున్నామన్నారు. ఆ కుటుంబానికి టిడిపి ప్రభుత్వం అండగా ఉండి సహాకారాలు అందించాలని కోరారు. ఎస్‌సిలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటెక్స్‌కు పాల్పడడం మంచిది కాదన్నారు. గత ప్రభుత్వ వైకాపా హాయాంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని మద్దురుపాడు నుంచి ముసునూరు వరకు వైసిపి పాలలో పనులకు శాంక్షన్ చేయించామని ప్రస్తుతం చేపట్టడం జరుగుతోందన్నారు. టిడిపి నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని తెలిపారు. అధికారం ఏ పార్టీకి శాశ్వతం కాదని అది గుర్తించుకొని మాట్లాడా లన్నారు. ఏ విషయంపై మాట్లాడేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని కులాల మధ్య చిచ్చు పెట్టొద్దని కరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి ఎస్‌సిసెల్ నాయకులు పాల్గొన్నారు.



## వైకాపా సమన్వయకర్త నియామకం పట్ల నాయకులు అసంతృప్తి ?

**కోట, జులై 21 ప్రభాతవార్త** గూడూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త గురవయ్య నియామకం పట్ల నియోజకవర్గంలో నేదురుమల్లి, నల్లపరెడ్లు, పెర్నాటి వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నారు. పార్టీ అధిష్టానం నియార్ధం కాదనలేక ఔను అనలేక అన్నట్లుగా ఉందని వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. గూడూరు నియోజవర్గంలో గతంలో ఉన్న సమన్వయకర్త అందరిని కలుపుకుని పోవడం లేదని పార్టీ అధిష్టానంకు పిర్యాదులు వెళ్లడంతో మేరిగ మురళిని సమన్వయకర్త బాధ్యతలను నుంచి తప్పించారు.ఈ క్రమంలో నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు అభిప్రాయాలను పరిగణలోకితీసు కొకుండా పార్టీ ఎకపక్షంగా గురవయ్యను నియమిందని పార్టీలో కొంత మంద సీనియర్లు మదన పడుతు న్నారు.ఎంపి మిధున్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డిలు నిర్ణయం తీసుకోవడంతో పార్టీలో నాయకులు తమ అసంతృప్తిని బయటకు వెళ్లగక్కలేకపోతున్నారని తెలుస్తుంది. పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గూడూరు నియోజకవర్గంలోని నాయకులు అభిప్రాయాలను మరో సారి పునం పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

## జీఓనెంబర్ 396ను ఉపసంహరించుకోవాలి

**కావలి, జులై 21 ప్రభాతవార్త :** ప్రభుత్వం తీసుకొన్న జిఓనెంబర్ 396ను రద్దు చేయాలని కోరుతూ కావలి డాక్యుమెంట్ రైటర్లు, స్టాం ప్‌వెండర్ల అసోసియషన్ ఆధ్వర్యంలో నిరసన, పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్య మెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మం గళవారం సబ్‌రిజిష్టార్ కార్యాలయం వద్ద పెన్ డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కావలి డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ నాకులు మాట్లాడుతూ తరతరాలుగా ఈ వృత్తిపైనే ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఏపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఓనెంబర్ 396ను నూతనంగా ప్రవేశపెట్టిన రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు, పబ్లిక్ ప్రైవేట్ పాపర్టీస్ విధానం ద్వారా ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లపైవెంటనే స్పందించకపోతే నిరసనలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కావలి డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమెరిశెట్టి వెంకట్రావు, ఉపాధ్యక్షులు ఉప్పాల కిరణ్, కార్యదర్శి షేక్ పార్సు, ట్రెజరర్ ఉప్పాల రాంప్రసాద్, జాయింట్ సెక్రటరీ గుడిపల్లి వెంకట్రావు, జాయిట్ ట్రెజరర్ బెజవాడ ప్రసన్నకుమార్, మంద రాములు, డి.రామక్రిష్ణ, డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్స్ టిడిపి ఆపరేటర్స్ పాల్గొన్నారు.




## రాపూరు సచివాలయంలో ఆధార్ కేంద్రం లేక ఇబ్బందులు


### ..సచివాలయంలో ఆధర్ కేంద్రం పునరుద్ధరించాలి

**రాపూరు, జూలై21ప్రభాతవార్త** మండల కేంద్రంగా వున్న రాపూరులోని ప్రభుత్వ సచివాలయాల్లో శాశ్వత ఆధర్ కేంద్రం లేక మండలంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రాపూరు బిట్ 3 సచివాలయంలో ఆధార్ కేంద్రం పనచేస్తున్నప్పుడు కొత్త ఆధార్ నమోదు, చిరునామా, పేరు, మొబైల్ నంబర్ బయోమెట్రిక్ తదితర సవరణల కోసం ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు పొందేవారు. అయితే ఈ కేంద్రంలో ఆధార్ సేవలు అందిస్తున్న డిజిటల్ అసిస్టెంట్ హరికృష్ణ గత ఏడాది సాధారణ బదిలీలో సైదాపురం మండలానికి వెల్లారు. దీంతో ఇక్కడ ఆధార్ సేవా కేంద్రం మూ తపడిపోయింది.అయితే ప్రస్తుతం ఆధార్ సేవ కావాలంలో రాపూరుకు 10 కిలోమీటర్ల దూరంలో వున్న పంగిలి సచివాలయానికో, నెల్లూరు రోడ్డులో బస్ స్టాపింగ్ కూడా లేని శానాయపాళెం సచివాలయంలో ఆధార్ కేంద్రాలకు వెల్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ సచివాలయాలకు వెల్లాలంటే రవాణా సౌకర్యాలు తక్కువగా వుండటం, నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక చిన్న ఆధార్ సవరణ కోసం రోజంతా సమయం, ప్రయాణ ఖర్చు వెచ్చించాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాపూరుకు సమీపంలోని ఒక ప్రవేటు ఆధార్ కేంద్రం వున్నప్పటికి అక్కడ సేవలు పొందేందుకు వచ్చే ప్రజలకు సరైన స్పందన లభించడం లేదన్న ఆరోపణలు వున్నాయి. దీనికి తోడు ఈ కేంద్రంలో ఆధార్ సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజల వివరాలను స్పష్టంగా ప్రదర్శించడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంగా వున్న సచివాలయంలో శాశ్వత ఆధర్ కేంద్రం నమోదుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అవసరమైతే ఆధార్ కేంద్రం నిర్వహించే డిజిటల్ అసిస్టెంట్‌ను డిప్యూటేషన్ పై రాపూరు సచివాలయానికి నియమించి ఇక్కడ ఆధార్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాల్సిన అవసరం ఎంతైనా వుంది.




## దగదర్తిలో.. వీధి దీపాలు వెలగక ప్రజల ఇక్కట్లు

**దగదర్తి, జులై 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దగదర్తిలో వీధి దీపాలు వెలగక వీధులు అంధాకారంగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామంలోని మల్లయ్యమిట్ట, పాతూరు, చిన్నతోపు సెంటర్ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగక చిమ్మ చీకట్లో మగ్గుతున్నాయి. వీధులన్ని చీకటిమయంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి వేళలో రోడ్లు సరిగ్గా కనపడక విషసర్పాల భారిన పడాల్సి వస్తుందేమోనని భయ పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వృద్దులు రాత్రి సమ యంలో రా కపోకలు సాగించేందుకు ఇబ్బం దులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉ న్నాయని,అలాగే అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఏర్పడుతుందని ప్రజలు అంటున్నారు. సంబంధిత అధి.కారులు వెంటనే స్పందించి పనిచేయని వీధీదీపాలను మరమ్మతులు చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## తేలు కాటు నుంచి చిన్నారి ప్రాణాలను కాపాడిన కిమ్స్ కడిల్స్ వైద్య బృందం

### - చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు వెల్లడి

**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు జిల్లాలోని దుత్తలూరు గ్రామానికి చెందిన యద్దనపూడి చిన్న గురవయ్య కుమారుడు యద్దనపూడి రిషి (3) ఈ నెల 18వ తేదీ తేలు కాటుకు గురై చికిత్స నిమిత్తం సుమారు 4 గంటల తర్వాత తమ ఆసుపత్రిలోని అత్యవసర విభాగానికి తీసుకువచ్చారని కిమ్స్ కడల్స్ ఆసుపత్రి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు వెల్లడి తెలిపారు. ఆసుపత్రికి చేరే సమయానికి చిన్నారి పరిస్థితి తీవ్రంగా ఉందని తెలిపారు. తేలుకాటుకు గురైన చిన్నారి మగతగా ఉన్నాడని, చేతులు, కాళ్లు చల్లబడ్డాయని, గుండె కొట్టుకోవడంలో ఎక్కువగా తేడాలు రావడంతో పాటు రక్తపోటు పెరిగిందన్నారు. ఈ లక్షణాలు తేలు విషం వల్ల వచ్చే ఆటోనమిక్ స్టోర్మ్‌కు సంకేతాలు అని పేర్కొన్నారు. తేలు విషం శరీరంలో అధికంగా అడ్రినలిన్ విడుదల చేసి, గుండెపై తీవ్ర ఒత్తిడి కలిగిస్తుందని, కొంతమంది పిల్లల్లో స్కోరపీన్ వినోమ్ ఇండుసిడ్ మైకార్డిటిస్ ఏర్పడి గుండె పంపింగ్ శక్తి తగ్గే ప్రమాదం ఉంటుందన్నారు.ఇది ప్రాణాపాయకరమైన పరిస్థితి అని తెలిపారు. చిన్నారి పరిస్థితిని బట్టి గుండెపై ప్రభావం ఉండే అవకాశం గుర్తించి వెంటనే పిఐసియులో చికిత్స ప్రారంభించామని, పిఐసియులో నిరంతర పర్యవేక్షణ ఈసీజీ, రక్తపోటు, ఆక్సిజన్ మానిటరింగ్, ప్రాజాసిన చికిత్సను మార్గదర్శకాల ప్రకారం ప్రారంభించామని తెలిపారు. గుండె పనితీరును కాపాడేందుకు డోబుటామైన్ ఇన్ఫ్యూషన్ ప్రారంభించామన్నారు. అవసరమైన ద్రవాలు, సహాయక చికిత్స అందించామని, గుండె పనితీరును నిరంతరం అంచనా వేస్తూ చికిత్సను సర్దుబాటు చేశామని పేర్కొన్నారు. చికిత్సకు చిన్నారి అద్భుతంగా స్పందించాడని, చేతులు, కాళ్లు వెచ్చబడ్డాయని, గుండె వేగం సాధారణ స్థాయికి వచ్చి రక్తపోటు స్థిరపడిందన్నారు. ఆక్సిజన్ స్థాయి సాధారణంగా కొనసాగిందన్నారు. గుండె పనితీరు మెరుగుపడిందని, ప్రస్తుతం చిన్నారి పూర్తిగా కోలుకుని సాధారణంగా ఆహారం తీసుకుంటూ ఆడుకుంటున్నాడన్నారు. దీంతో ఆ బాలుడిని ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేయనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కిమ్స్ కడల్స్ వైద్యులు డాక్టర్ మురార్జీ పీడియాట్రిషియన్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, డాక్టర్ భార్గవ్ నియోనటాలజిస్ట్, పిడియాట్రిషియన్, డాక్టర్ నవీన్ పిడియాట్రిషియన్, నియోనటాలజిస్ట్‌లు మాట్లాడుతూ తల్లిదండ్రులకు ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. తేలు కాటును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని, చిన్నపిల్లల్లో ఇది గుండె కండరాలను కూడా ప్రభావితం చేయవచ్చన్నారు. చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు కాళ్లు చల్లబడటం, మగత, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకురండని సూచించారు. మొదటి కొన్ని గంటల్లో సరైన చికిత్స ప్రారంభిస్తే చాలా మంది పిల్లలు పూర్తిగా కోలుకుంటారని డాక్టర్లు తెలిపారు. మా సందేశం ఒక్కటే తేలు కాటు చిన్న విషయం కాదునీ, సమయానికి పిఐసియులో సరైన చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చు అని వైద్యులు తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన చికిత్సలను విజయవంతం చేసి చిన్నారిని ఆరోగ్యంగా డిశ్చార్జి చేస్తున్నందుకు తమ వైద్య బృందాన్ని, నర్సింగ్ సిబ్బందిని యాజమాన్యం ద్వారా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు, డైరెక్టర్ కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బొల్లినేని అద్విక్, యూనిట్ సిఓఓ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ వంచి రీజినల్ సిఓఓ, మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్‌లో నాణ్యతా ప్రమాణాలు భేష్

**కోవూరు, జూలై21ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను మంగళవారం మధ్యాహ్నం భక్షజన సమయంలో ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్‌లు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అన్నా క్యాంటీన్‌లో ఉన్న నిర్వహణ, నాణ్యతా ప్రమాణాలు , భోజనం అందించే ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనానికి ఎంతమంది వస్తున్నారు అనే విషయాలను, రికార్డులు కూడా పరిశీలించారు. అన్నా క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం టిఫిన్ సమయంలో 320 మంది, మధ్యాహ్నం భోజన సమయంలో 350 వరకు భోజనం తింటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ఇదే నాణ్యతా ప్రమాణాలను పాటించేలా నిర్వాహకులు దృష్టి పెట్టాలన్నారు.





## వైకాపా సమన్వయకర్తను అభినందించిన ప్రన్నకుమార్‌రెడ్డి

**కోట,జులై 21 ప్రభాతవార్త** గూడూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త గురవయ్య మంగళవారం నెల్లూరులోని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గురవయ్యను ప్రసన్నకుమార్‌రెడ్డి అభినదించారు.ఈ సందర్భంగా గూడూరు నియోజవర్గంలోని వైకాపా కార్యకర్తలను, నాయకులను అందరిని కలుపుకుని పోయి పార్టీని బలోపేతంకు కృషి చేయాలని ప్రసన్నకుమార్‌రెడ్డి గురవయ్యకు సూచించినట్ల సమాచారం. ఈ క్రమంలో గురవయ్య ప్రన్నకుమార్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు.



## వేటపై ఎల్‌నినో పంజా
## - మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం



**కోట, జూలై 21 ప్రభాతవార్త** ఎల్‌నినో.. మత్స్యకారులను తా కింది. ఆ ప్రభావంతో సము ద్రం లో విపరీతమైన గాలులు వీ స్తుండటంతో వేటాడటం కష్టంగా మారిందని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడచిన కొన్ని రోజులుగా వాతావరణ పరిస్థి తులు అనుకూలంగా లేకపోవడం తో వేట సాగడం లేదు. గాలులకు బోటను అదుపు చేయడం కష్టంగా మారింది. వేడి వాతావరణానికి సముద్ర జీవులు లోపలికి వెళ్లిపోతుండటంతో రోజుల తరబడి వేటాడినా మత్స్యసంపద లభించడం లేదు. ఈ కారణంగా బోట్లను చాలావరకు సముద్రంలో లంగరు వేసి నిలిపేస్తున్నారు. ఆశతో వేటకు వెళ్లినా ఇంధన ఖర్చులు రావడం లేదని వాపోతున్నారు. ప్రమాదాలతో ఆందోళన వేట ప్రారంభమైన తొలిరోజుల్లో కొంతమేర ఆశాజనకంగా ఉండటంతో అందరూ సంతోషించారు. ఇది ఎంతో కాలం నిలవలేదు. ఎల్‌నినో ప్రభావంతో సముద్రంలో తీవ్రమైన గాలులు వీస్తున్నాయి. ఇప్పటికే వైజాగ్ ప్రాంతంలో బోటు తిరగబడి మత్స్యకారులు గల్లంతైన సంఘటన కడలిపుత్రుల్లో ఆందోళన నింపింది. దీనికితోడు మరోచోట ఇదే తరహా గాలులకు బోటు తిరగబడి మత్స్యకారులు గాయాలతో బయటపడ్డారు. ఈ పరిస్థితుల్లో వేటకు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు. కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పెద్దగోవిందపల్లి సముద్ర తీరాన వందలాది కుటుంబాలు గంగమ్మను నమ్ముకుని ఎన్నో సంవత్సరాల నుంచి జీవిస్తున్నారు. సముద్రం ప్రశాంతంగా ఉంటేనే వేటకు వెళ్లగలిగేది, కుటుంబం సాగేది. లేకుంటే పస్తులు ఉండాల్సిందే. ఇప్పటికే వేట ఖర్చులు రెట్టింపయ్యాయి. ప్రతికూల పరిస్థితుల్లో వేట చేయలేక గంగపుత్రులు అవస్థలు పడుతున్నారు.

## జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో డాక్టర్ కిషోర్స్‌రత్నం విద్యార్ధి ప్రతిభ

**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త -విద్య** ఇటీవల నెల్లూరుజిల్లా బ్మాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీసుబ్బారెడ్డి స్టేడిఎంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్ 11 విభాగంలో నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్స్ రత్నం కాలడన్ పాఠశాల విద్యార్థి ఎస్‌కే.అయాజ్ ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకుని సత్తా చాటారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పాఠశాలలో విద్యార్థికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు విద్యార్థికి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ విద్యార్థి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపటం పట్ల తమ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు సతోషం వ్యక్తంచేశారని,ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సునీల్, ప్రిన్సిపాల్ జాస్మిన్, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## సీజ్ చేసిన వాహనాలకు భద్రత ఏదీ?

### :రోడ్డు పక్కన పార్కింగ్‌పై విమర్శలు..ప్రత్యామ్నాయ స్థలం ఉన్నా పట్టించుకోరా?

**కొడవలూరు, జులై 21 ప్రభాత వార్త:** కొడవలూరు మండలంలో ఇటీవల చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న పలు వాహనాలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసి సీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే సీజ్ చేసిన వాహనాలకు కనీస భద్రత కల్పించకుండా రహదారి పక్కనే నిలిపివేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలను భద్రంగా ఉంచాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉన్నప్పటికీ.. అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొడవలూరు పోలీస్ స్టేషన్ నుంచి గుండాలమ్మపాలెం వైపు వెళ్లే సుమారు అర కిలోమీటరు మేర రహదారికి ఇరువైపులా సీజ్ చేసిన వాహనాలను నిలిపివేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో పాటు, వాహనాలకు భద్రత లేకుండా పోతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనాలు దొంగతనానికి గురికావడం లేదా విడిభాగాలు మాయమయ్యే అవకాశం కూడా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా కొడవలూరు నుంచి రాజుపాలెం వైపు వెళ్లే మార్గంలో పోలీసు శాఖకు సంబంధించిన నిరుపయోగంగా ఉన్న వసతి గృహం, దాని చుట్టుపక్కల ఖాళీ స్థలం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. సీజ్ చేసిన వాహనాలను భద్రపరిచేందుకు ఆ స్థలాన్ని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ.. రహదారి పక్కనే వాహనాలను నిలిపివేయడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సీజ్ చేసిన వాహనాలు పోలీసుల కస్టడీలో ఉన్నంతకాలం వాటి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. వాహనాలను రహదారి పక్కన కాకుండా పోలీసు శాఖకు అనుకూలమైన సురక్షిత ప్రదేశంలో ఉంచి, వాటికి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. రహదారి పక్కన వాహనాల పార్కింగ్ వల్ల ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడడంతో పాటు, సీజ్ చేసిన వాహనాల భద్రతపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.





## జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధికి స్టెయిన్‌లెస్ స్టీల్ ట్రావిల్, ఇనుప గ్యాస్ స్టవ్ విరాళం

**బుచ్చి జులై 21 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి స్వామి,కామాక్షితాయి సన్నిధిలో నిత్య అన్న ప్రసాద వితరణకు స్టెయిన్‌లెస్ స్టీల్ ట్రాలీ, ఇనుక గ్యాస్‌స్టవ్‌ను రేగడచెలిక కు చెందిన పూడి ప్రసాద్,వారి ధర్మపత్ని రుమ్మిణి దంపతులు అందజేశారు. 27 వేల రూపాయాలు విలువ కలిగిన స్టెయిన్‌లెస్ స్టీల్ అన్న ప్రసాద పంపిణి ట్రాలీ, 9 వేల విలువైన ఇనుక గ్యాస్‌స్టవ్ ( గ్యాస్ బర్నర్ స్టాండ్ )ను భక్తి శ్రద్దలతో విరాళంగా అందజేశారు. మొత్తం 36 వేల విలువైన ఈ సామగ్రి నిత్య అన్నదాన కార్యక్రమానికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలపేరుతో ప్రత్యేక పూజలు చేయించి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



## శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జ్ అమానుషం

- జాతీయ మహిళా కాంగ్రెస్, రిజర్వేషన్ కోసం ఢిల్లీలో చేస్తున్న పోరాటానికి మహిళలు పార్టీలకతీతంగా మద్దతు తెలపండి
- కేవలం మహిళలు 9133400200 ఈ సెల్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ద్వారా మద్దతు తెలియజేయండి
- డీ లిమిటేషన్ బిల్లుకు మహిళా రిజర్వేషన్ బిల్లును ముడి పెట్టడం సరైన చర్య కాదు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు డాక్టర్ యశోధర



**నెల్లూరు, జూలై 21, ప్రభాతవార్త - అగ్రికల్చర్** మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 లోనే చట్టసభల ఆమోదం పొందిందని, వెంటనే 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, శ్రీ దుర్గా హాస్పిటల్ అధినేత డాక్టర్ పి. యశోధర డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి నెల్లూరు బృందావనంలోని తమ వైద్యశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023లో పార్లమెంటు ఉభయ సభల్లో పాసైన మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం మహిళలకు అన్యాయం చేస్తుందన్నారు. దేశంలో 50 శాతం మంది మహిళలు ఉంటే 33 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు కూడా ఈ ప్రభుత్వం అంగీకరించడం లేదని, దేశంలోని మహిళలంతా ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. ఇదంతా పక్కన పెట్టి మరో సారి ఈ ఏడాది డీ లిమిటేషన్‌తో ముడిపెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టసభల్లో ఆమోదం పొందకుండా ఈ ప్రభుత్వం దగా కోరు రాజకీయాలు చేసిందని దుయ్యబట్టారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఆటలు సాగవు అని గ్రహించిన మోడీ ప్రభుత్వం, పారమెంటులో సీట్లు పెంచి అధికారం దక్కించుకునేందుకు కుయుక్తులు పన్నిందని గుర్తు చేశారు. అందుకోసం 543 సీట్లు ఉన్న లోక్ సభ స్థానాలను ఎనిమిది వందల పైచిలుకు పెంచుకునేందుకు ఎత్తుగడ వేసిందని, అందులో భాగంగానే డీ లిమిటేషన్ ద్వారా గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో సీట్లు పెంచి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపిందన్నారు. 2029లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ లొసుగులు బయటపడతాయనే భయంతోనే, ఈవీఎంలను నమ్ముకోకుండా డీ లిమిటేషన్‌ను తెరపైకితెచ్చి మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో 75 సీట్లు పెంచితే అధికారం తమదే నన్న నిర్ణయంతో ఈ ప్రభుత్వం వ్యవహర్నిచే కుట్ర పూరిత రాజకీయాలను ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. నీట్ పేపర్ లీకేజీ పై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రభుత్వ దమన కాండకు నిదర్శనం అన్నారు.

**- ఢిల్లీలో జరిగే జాతీయ మహిళా కాంగ్రెస్ నిరసనకు మిస్సుడ్ కాల్ ద్వారా మహిళలు తమ మద్దతు తెలియజేయండి**

జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ఆధ్వర్యంలో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని తలపెట్టిన పోరాటానికి దేశంలోని మహిళలంతా తమ మద్దతు ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు డాక్టర్ పి. యశోదర విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనలో ప్రధానంగా, తక్షణం 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలనే అంశం ఉందన్నారు. ఇందుకోసం మహిళలు తమ జీవనోపాధిని పక్కనపెట్టి పోరాటంలో పాల్గొనాల్సిన అవసరం లేదని కేవలం 9133400200 సెల్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి తమ మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం నెల్లూరు నుంచి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, నగర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీకి పంపినట్టు తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల హక్కులు కాపాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. నీట్ పేపర్ లీకేజీ ప్రభుత్వ తప్పిదమేనన్నారు. లక్షలు ఖర్చు చేసి కష్టపడి చదివిన విద్యార్థులు, ప్రభుత్వం చేసిన పొరపాట్లకు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా దాదాపు 25 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇదంతా కేంద్ర ప్రభుత్వ పాలనా వైఫల్యమేనన్నారు. గత దశాబ్ద కాలం నుంచి కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వంలో భాగమై విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని విమర్శించారు. 94 వేల గవర్నమెంట్ పాఠశాలలు రాష్ట్రంలో కొనసాగితే అవన్నీ మరుగున పడి 54 వేల ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లు పుట్టుకొచ్చి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాంకులు ప్రకటించుకునే కార్పొరేట్ విద్యాసంస్థల మూలంగానే నీట్ పేపర్ లీకేజీ లాంటివి కొనసాగుతున్నాయని వివరించారు.ఉదాహరణకు నెల్లూరులో కొనసాగుతున్న ఉచిత విద్యాలయాలు వి ఆర్ హైస్కూలు, సిఏఎం హైస్కూలు, ఏబీఎం హైస్కూలు, కస్తూరిదేవి పాఠశాలలు ఎటు పోయాయని ప్రశ్నించారు. ప్రభుత్వ తప్పిదాలను పక్కనపెట్టి నీట్ పేపర్ లీకేజీ కారణంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుష చర్య అని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శాంతియుతమైన పరిపాలన కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున, వెంకట్, అహ్మద్ హనీఫ్, కాలేషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.